ప్రైవేట్ విద్యాసంస్థల్లో అడ్డగోలు ఫీజుల దందాను అరికట్టాలి

ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ

విశాలాంధ్ర-పాడేరు : అల్లూరి జిల్లా ఆదివాసి ప్రాంతం ప్రైవేట్ విద్యాసంస్థల్లో అడ్డగోలుగా రకరకాల ఫీజుల పేరుతో దోపిడీ చేస్తున్నారని ఉన్నతాధికారులు తక్షణమే దీని మీద దృష్టి పెట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో బుక్స్, యూనిఫామ్, బెల్ట్, ఐడి కార్డుల పేరు చెప్పి వేలాది రూపాయలు సామాన్యుల దగ్గర నుండి ముక్కు పిండి వసూలు చేస్తున్న పరిస్థితి నెలకొనిఉందని, ఒక సామాన్య కుటుంబం ప్రైవేట్ స్కూల్లో తమ పిల్లలకు స్కూల్లో జాయినింగ్ చేయాలంటేనే భయంగా ఉన్న పరిస్థితి ఉందన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలపై విద్యాశాఖ అధికారులు దృష్టి పెట్టకపోవడమే , ప్రైవేట్ స్కూల్ విద్యాసంస్థల యాజమాన్యం అడ్డగోలు ఫీజుల పేరుతో సామాన్యుడికి నడ్డి విరిగేలా చేస్తున్నారన్నారు. ప్రైవేట్ స్కూల్లో పై అధికారులు తక్షణమే దృష్టిసరించాలని సామాన్యులకు అందుబాటులో ఉండేలా ఫీజులు అందుబాటులోకి తేవాలని వారు డిమాండ్ చేశారు.

డిమాండ్స్ డేను జయప్రదం చేయండి

కార్మికులకు పిలుపునిచ్చిన సిటు అల్లూరి జిల్లా అధ్యక్షుడు చిన్నయ్య పడాల్

విశాలాంధ్ర-చింతపల్లి : కేంద్రంలో మూడవసారి అధికారం చేపట్టిన మోడీ నాయకత్వం లోని బిజెపి సంకీర్ణ ప్రభుత్వం కార్మిక వర్గ హక్కులను కాలరాసే లేబర్ కోడ్స్ అమలుకు చేస్తున్న ప్రయత్నాలను తిప్పి కొట్టాలని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షుడు బోనంగి చిన్నయ్య పడాల్ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిఐటియు కార్యాలయంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వసుపులేటి లక్ష్మి అధ్యక్షతన జరిగిన మధ్యాహ్న భోజన కార్మికుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ నాయకత్వం లోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే కార్పోరేట్ సంస్థలకు మేలు చేసే విధంగా ప్రావిడెంట్ ఫండ్ చట్టంలో పెనాల్టీని తగ్గించి కార్మికులకు అన్యాయం చేసిందని విమర్శించారు. బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాల మూలంగా రైల్వే రంగంలో ప్రమాదాలు జరుగుతున్నాయని, విమానాశ్రయాలకు భద్రత లేకుండా పోతుందన్నారు. ఆరుగాలం కష్టించి పంటలు పండించే రైతన్న లకు స్వామినాథన్ సిఫార్సులకు అనుగుణంగా కనీస మద్దతు ధర కల్పించేందుకు మోడీ ప్రభుత్వం సిద్ధంగా లేదని ఆయన ఆరోపించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య అనుసంధానకర్తలుగా కేంద్ర ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న స్కీమ్ వర్కర్స్ ను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమవుతుందని ఆయన దుయ్యబట్టారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతాంగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఈనెల 10న దేశవ్యాప్తంగా జరుగుతున్న " డిమాండ్స్ డే " ని జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి ఆయన విజ్ఞప్తి చేశారు. సిఐటియు అనుబంధ కార్మిక సంఘాలన్ని మండల కేంద్రాలలో నిరసన ప్రదర్శనలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు, మండల అధ్యక్ష కార్యదర్శులు కే పద్మ, మినుముల జ్యోతి, లక్ష్మి, దేవుడమ్మ, పార్వతమ్మ, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

రూ.2.50 కోట్లతో వంజంగికి బీటీ రోడ్ నిర్మాణం

ఐటిడిఏ పీఓ అభిషేక్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : ప్రముఖ పర్యాటక కేంద్రం వంజంగి హిల్స్ కు రూ. రెండు కోట్ల 50 లక్షలతో 3.5 కిలోమీటర్ల తారు రోడ్డు మంజూరు చేశామని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్ వెల్లడించారు. బుధవారం అధికారులతో కలిసి వంజంగి హిల్స్ ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వంజంగి నుండి కల్లాల బయలు వరకు తారురోడ్డు నిర్మిస్తున్నామని చెప్పారు. రానున్న ఆరు నెలల్లో రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారుల ఆదేశించారు. పర్యావరణానికి హాని కలవకుండా వ్యూపాయింట్ వద్ద రైలింగ్ నిర్మించాలని చెప్పారు. పర్యాటకులకు సౌకర్యవంతంగా ఉండేలా నీటి సదుపాయంతో కంటైనర్ టాయిలెట్లు నిర్మించాలని స్పష్టం చేశారు. నిర్మాణంలో పటిష్టమైన నాణ్యతల పాటించి నిర్దిష్టమైన గడువులోగా రోడ్డు పనులు పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈ డివిఆర్ఎం రాజు, డి.ఈ. అనుదీప్, ఎంపీడీవో సాయి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానిత వ్యక్తులు, సాంఘిక శక్తులకు ఆశ్రయం కల్పించకండి

చింతపల్లి సిఐ రమేష్, ఎస్సై అరుణ్ కిరణ్

విశాలాంధ్ర-చింతపల్లి : మారుమూల గిరి గ్రామాలలోని ప్రజలు అనుమానిత వ్యక్తులు, అసాంఘిక శక్తులకు ఆశ్రయం కల్పించి అమాయక గిరిజనులు అరెస్టులు కావద్దని చింతపల్లి సీఐ రమేష్, ఎస్సై అరుణ్ కిరణ్ లు అన్నారు. బుధవారం వివిధ గ్రామాల నుంచి చింతపల్లి వారపు సంతకు వచ్చిన ప్రజలకు గంజాయి సాగు, క్రయవిక్రయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మారుమూల గిరిజన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ అల్లూరి ఏజెన్సీ ప్రాంతంలో గంజాయి సాగు నిర్మూలనకు పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ, అటవీశాఖల అధికారుల సమన్వయంతో గంజాయి నిర్మూలనకు చర్యలు తీసుకోవడం జరిగిందని, మైదాన ప్రాంతాలకు చెందిన కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు, వ్యాపారస్తులు అల్లూరి ఏజెన్సీ ప్రాంత గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని మారుమూల గిరి గ్రామాలను నిలయాలుగా మార్చుకుని ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంతాల నుంచి గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్నారని, అటువంటి వారి సమాచారం పోలీస్ శాఖకు చేరవేయాలని సూచించారు. మైదాన ప్రాంత వ్యాపారులకు గిరిజనులు సహాయ సహకారాలు అందిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అదే క్రమంలో గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తులపై ప్రత్యేక చట్టంతో కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ సమస్యలపై కలెక్టర్‌కి వినతి

విశాలాంధ్ర-ఎటపాక : గ్రామ సమస్యలపై అల్లూరి జిల్లా కలెక్టర్ కీ గన్నవరం ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ వినతి పత్రం అందజేశారు. బుదవారం చింతూరులో కలెక్టర్‌కి వినతి ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లడుతూ రానున్న వరదల దృష్యా గన్నవరం పంచాయతీ లోనీ వరదలు సమయంలో జరిగే ఇబ్బందులు గూర్చి వివరించారు. ముందస్తుగా నిత్యావసర సరుకులు అందుబాటులో ఉంచాలని. అలాగే ఈ నాలుగు మండలాలోని పోలవరం నిర్వాసితులను ప్రత్యేక దృష్టి తో పరిగణనలోకి తీసుకుని , ఉపాధి హామీ కూలీల పని దినాలు 200వందల రోజులకు పెంచెలా చూడాలని, గన్నవరం పంచాయతీ లోని రోడ్లు డ్రైనేజీలు తదితర సమస్యలను కలెక్టరేట్ గారి దృష్టి కి తీసుకెళ్ళరు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యలు వీలయినంత వరకు సమస్య పరిష్కారిస్తామని ,ఉపాధి హామీ కూలీల విషయమై పిడి తో చర్చించారు. తాము ఈ విషయం ఈ నాలుగు పోలవరం విలీన మండలాలను పరిగణలోకి తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసి, తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

పరిష్కార వేదికకు 95 దరఖాస్తులు

విశాలాంధ్ర-చింతూరు : కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లాలోని వివిధ అధికారులతో చింతూరులోని ఐటిడిఏలో బుధవారం పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ పరిష్కార వేదికకు 95 దరఖాస్తులు వచ్చాయి. చింతూరు డివిజన్లోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఎ. యస్ . దినేష్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్, చింతూరు ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కె, చైతన్య, డి యఫ్ ఓ. భవిత ఇరువురు కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ చింతూరు డివిజన్లోని కూనవరం, వి ఆర్ పురం, ఎటపాక, చింతూరు మండలాలలో గిరిజనులకు సంబందించి వివిద రాకలైన సమస్య దరఖాస్తుల దరఖాస్తులను స్వీకరించి సమస్యలు పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవడం ఆయన తెలిపారు. మారుమూల గ్రామాలకు సంబంధించిన రహదారుల సమస్యలు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించిన సమస్యల దరఖాస్తులు, భూ సమస్యల దరఖాస్తులు రావడం జరిగిందని అదేవిధంగా కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించి మరికొన్ని సమస్యలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను పరిష్కార మార్గాల అన్వేషించి సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ వారం 95 దరఖాస్తులు రావడం జరిగిందని అయన తెలిపారు. సమస్యలు పరిస్కారించడములో ఏమైనా సమస్యలు ఉన్నాయెడల మా దృష్టిలో తీసుకురావాలని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జాన్ రాజ్, అంబేద్కర్,జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూర్య కుమారి, దోమ ప్రాజెక్ట్ డైరెక్టర్ యం. శివయ్య, ఎ యం ఓ సి. శ్రీహరి, చింతూరు ఐటిడిఎ ఎపిఓ కె. సుజాత, వెహికల్ ఇన్స్పెక్టర్ రాజ్‌కుమార్, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ షరీఫ్, జిసిసి డి యం. జి. పార్వతీశ్వరరావు, సివిల్ సప్లై డిఎం గణేష్ కుమార్, డిఎల్‌పిఓ రఘునందన్, ఎడియం %ఏ% హెచ్ ఓ పుల్లయ్య, సర్వే ఇన్స్పెక్టర్ కె. దేవేంద్రుడు, ఇఇ లు జి.మురళి, సుబ్బయ్య, డిఇలు రాంచంద్రం మూర్తి, రాజేంద్ర బాబు, సాయి సతీష్, తహసీల్దార్ లు మౌలిన, మురళి కృష్ణ, నాజీముల్లా,ఎడిఎ చౌదరి, సిడిపిఓ విజయ గౌరీ యంపిడిఓ వనేందర్, తదితరులు పాల్గొన్నారు.

రహదారి మధ్య పడిపోయిన బారి వృక్షం

విశాలాంధ్ర-సీలేరు : దారకొండ నుండి గుమ్మి రేవుల మెయిన్ రహదారిలో కమ్మరితోట గ్రామ సమీపంలో బారి వృక్షం పడిపోయింది. గడిచిన రెండు రోజులు బాగ వర్షం పడటం రాత్రి గాలి వీచటం వలన మెయిన్ రహదారిలో బారి వృక్షం దారికి అడ్డుగా పడింది. దీని కారణంగా నర్సీపట్నం నుండి పాతకోట వరకూ బస్ సర్వీసులు నిలిపివేశారు. గుమ్మిరేవుల పంచాయితీలో చాలామంది ఉద్యోగస్తులు ఈ బస్సు సర్వీసు పై ఆధారపడి ఉన్నారు వాహనాలు తప్ప పెద్ద వాహనాలు వెళ్ళ దానికి వీలు లేకపోవడం వలన ప్రజలు,ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. ఈ చెట్టు తొలగించే వరకు దారకొండ నుండి చోడిరాయి, అన్నవరం, నెలజర్త,కాకనురు, గుమ్మిరేవుల పాతకోట వరకు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు అధికారులు స్పందించి రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తొలగించాలని ఆ ప్రాంత గిరిజనులు కోరుతున్నారు అలాగే బస్సును పునర్ధారించాలని కోరుతున్నారు.

జీవో నెంబర్ 117ను రద్దు చేయాలి

ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రఘువర్మ

విశాలాంధ్ర-చింతపల్లి : ప్రభుత్వ పాఠశాలలను వీలినం చేసే జీవో నెంబర్ 117 ను వెంటనే రద్దు చేయాలని ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పాకలపాటి రఘువర్మ అన్నారు. బుధవారం అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం భవనంలో ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అల్లూరి జిల్లా అధ్యక్షులు రావుల జగన్మోహన్ అధ్యక్షతన ఉపాధ్యాయులు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. జీవో నెంబర్ 117 అమలు చేయడంతో 4,5 తరగతులను గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలలో వీలినం చేయడం వలన విద్యార్థిని, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు సుమారు ఐదు నుంచి పది కిలోమీటర్ల దూరం వెళ్ళవలసిన దుస్థితి ఏర్పడిందని, అదే క్రమంలో మన్య ప్రాంతంలో ఉపాధ్యాయ పోస్టులు తగ్గించి గిరిజన ఉపాధ్యాయులను మైదాన ప్రాంతానికి తరలించారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం జీవో నెంబర్ 117 ను వెంటనే రద్దుచేసి, మైదాన ప్రాంతానికి వెళ్లిన ఉపాధ్యాయులను గిరిజన ప్రాంతంలో ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ఆయన సూచించారు. వైకాపా ప్రభుత్వం రద్దు చేసిన జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించి, మెగా డీఎస్సీలో గిరిజన నిరుద్యోగులకు 100% ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని, సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ తక్షణమే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దేపూరు శశి కుమార్, జోనల్ కార్యదర్శి బౌదు గంగరాజు, ఏపీటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాకర చంద్రరావు, కె మహేష్ బాబు, జి కామేష్, జీకే విధి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే పెద్దబ్బాయి, రెడ్డి వెంకటేశ్వర్లు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్యానెల్ ఇన్స్‌పెక్షన్‌ను నిర్వహించిన డిప్యూటీ డిఇఓ

విశాలాంధ్ర-కురుపాం : పాలకొండ డివిజన్ డిప్యూటీ డీఈఓ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్యానెల్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. బుధవారం డిప్యూటీ డీఈఓ నేతృత్వంలోని ఏడుగురు సబ్జెక్ట్ నిపుణుల బృందం పాఠశాల తనిఖీ చేపట్టారు.. ఈ సందర్భంగా పాఠశాల రికార్డుల తో పాటు ఉపాధ్యాయుల పనితీరును పరిశీలించారు. అనంతరం సమీక్ష నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తోట శంకర రావు ,ఉపాధ్యాయులు డిప్యూటీ డీఈఓ కృష్ణమూర్తి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి నిమ్మక సత్యనారాయణ, ప్యానెల్ ప్రధానోపాధ్యాయులు భీముడు , కుమార్ పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

ఎస్‌బిఐ మేనేజర్ సాయిరాజు

విశాలాంధ్ర-సీతంపేట : మండలం దేవనపురంలో జూన్ 2వ తేదీ నుండి ప్రారంభమైన క్రికెట్ టోర్నమెంట్ లో 96 టీంలు పాల్గొన్నారు. ఫైనల్‌కి అచ్చువలస, కే కొత్తగూడా గ్రామాల మధ్య ఫైనల్ జరిగింది .ఇందులో కే. కొత్తగూడా 76 పరుగులు చేశారు . అచ్చబవలస 78 పరుగులు 8 వోవర్లలో చేదించి విజయం సాధించారు వీరికి బహుమతులు ప్రధానం చేయడానికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ సాయిరాజు ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు ప్రధానం చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడలు తోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గా ప్రవీణ్ కొత్తగూడ నిలిచారు. ఈ కార్యక్రమంలో సూరిబాబు మాస్టారు, ప్రభాకర్, ప్రకాష్ రావు, రవి, జగన్ మాస్టర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

డిగ్రీ ప్రవేశాలకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

10వ తేదీ వరకు ఆన్లైన్లో విద్యార్థులకు అవకాశం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : డిగ్రీ కోర్సుల్లో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు ఉన్నత విద్యామండలి ఆదేశాల మేరకు ఆర్ట్స్, సైన్స్, సోషల్ సైన్సెస్, బీకాం కంప్యూటర్స్ కోర్సుల్లో ప్రవేశం పొందేందుకు ఆన్లైన్లో దరఖాస్తులు కోరడం జరుగుతుందని స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు తెలిపారు.ఈ మేరకు జూలై 2వ నుంచి 10వ తేదీ వరకు విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించింది. 5న కళాశాలల్లో ధ్రువపత్రా ల పరిశీలన, 11 నుంచి 15 వరకు ఆప్షన్ల ఎంపికకు అవకాశం కల్పించింది. 19న తుది సీట్ల కేటాయింపు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. సీట్లు పొందిన విద్యార్థులు 20 నుంచి 22లోగా కళాశాలలో రిపోర్టు చేయాల్సి ఉంటుందన్నారు. ప్రత్యేక కేటగిరీ విద్యార్థులు దివ్యాంగులు, ఎన్సీసీ, గేమ్స్ అండ్ స్పోర్ట్స్, ఇతర కరిక్యులర్ యాక్టివిటీస్ సర్టిఫికెట్లను 4 నుంచి 6వ తేదీ వరకు పరిశీలించడం జరుగుతుందన్నారు.ఈ విద్యార్థులు విజయవాడలోని ఎస్ఆర్ఆర్, విశాఖపట్నంలోని వీఎస్ కృష్ణ కళాశాల, తిరుపతిలోని ఎస్వీ వర్సిటీలో ధ్రువపత్రాల పరిశీలకు హాజరుకావలసి వస్తుందన్నారు.

అభినందన సభ విజయవంతం చేయండి : వీరేష్ చంద్రదేవ్

విశాలాంధ్ర-కురుపాం : కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి విజయోత్సవ ర్యాలీ, అభినందన సభను ఐదు మండలాల నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ చంద్ర దేవ్ కోరారు.బుధవారం వైరిచర్ల నివాసంలో అభినందన సభ నిర్వహణకు నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈనెల 5 శుక్రవారం అభినందనసభ నిర్వహణకు తీర్మానించారు. ఉదయం 9:30నిమిషాలకు స్థానిక ధూళి కేశ్వర ఆలయం నుండి విజయోత్సవ ర్యాలీ ప్రారంభించి సాయి బాబా ఆలయం వరకు నిర్వహిస్తారు. ఆలయం ఎదురుగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఐదు మండలాల్లో నాయకులు మాట్లాడుతారు.అనంతరం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కేడర్‌కు ధన్యవాదాలు తెలుపుతూ ఆత్మీయ విందులో పాల్గొంటారు. ఎమ్మెల్యే తోయక జగధీశ్వరి, నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలలో అగ్నిమాపక అవగాహన సదస్సు

విశాలాంధ్ర-సీతంపేట : ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు పాలకొండ అగ్నిమాపక అధికారి జామి సర్వేశ్వరరావు మరియు కేంద్ర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులకు అగ్ని ప్రమాదముల రకములు, వాటిని నివారించే పద్ధతులను అవగాహన కల్పిస్తూ వివరించారు. అగ్ని ప్రమాదమును ప్రాథమిక దశలోనే నివారించే ఫైర్ ఎక్సి టింగ్ విషర్లను ఉపయోగించే విధానం, ప్రమాదములలో గాయపడిన లేదా స్పృహ కోల్పోయిన వారిని సురక్షిత ప్రదేశానికి తరలించే ఫైర్ మ్యాన్ లిఫ్ట్ పద్ధతి, ముందు వెనుక పద్ధతి లపై తర్ఫీదు ఇచ్చారు. నీటిలో ప్రమాదవశాత్తు పడిన వ్యక్తికి పొడవాటి కర్ర అందించి బయటకు లాగడము లేదా లైఫ్ బాయని ఆ వ్యక్తి దగ్గరకు విసిరిన ఆ వ్యక్తి పట్టుకోవడము వలన మునగకుండా కాపాడవచ్చు అని, నీటిలో బోటింగ్ కి వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా లైఫ్ జాకెట్ ధరించాలని, నీటిలో లోతైన ప్రదేశాలకు వెళ్ళకూడదని తెలియజేశారు.పాలకొండ అగ్నిమాపక కేంద్రము ల్యాండ్ లైన్ నెంబర్ 08941 260111 మరియు అగ్నిమాపక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 101లకు ఏదేని ప్రమాదము లేదా విపత్తు సంభవించిన సమాచారము అందించాలి తెలియజేశారు.ఈ కార్యక్రమములో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై హేమసుందర రావు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అందరి సహకారంతో గ్రామ పంచాయతీ అభివృద్ధి

ఎంపీపీ ఉరిటి రామారావు వెల్లడి

మరుపెంటలో గ్రామపంచాయతీ గ్రామసభ నిర్వహణ

విశాలాంధ్ర-గరుగుబిల్లి : గ్రామపంచాయతీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రణాళిక లను తయారు చేయాలని మండలపరిషత్ అధ్యక్షులు ఉరిటి రామారావు అన్నారు. మండల పరిధిలోని మరుపెంట గ్రామ పంచాయతీకి సంబంధించిన గ్రామ సభను బుధవారం సర్పంచ్ ఉరిటి నిర్మల అధ్యక్షతన నిర్వ హించారు. ఈగ్రామసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ రామారావు మాట్లాడారు. అందరి ఆమోదముతో గ్రామాభివృద్ధికి అవసరమైన ప్రణాళికలను తయారు చేయ డం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీలో సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ ఉరిటి నిర్మల మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కండేన బలరాము నాయుడు, అక్కేన రామక్రిష్ణ, గులిపల్లి రామారావు, గ్రామ సచివాలయ సిబ్బంది గంట జనార్ధనరావు, రెడ్డి కుంతి తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం వాసికి రవిశాస్త్రి పురస్కారం



విశాలాంధ్ర పార్వతీపురం టౌన్: పట్టణానికి చెందిన మల్లి పురం. జగదీశ్వర రావుకు రవి శాస్త్రి పురస్కారం దక్కింది ఆయన రచించిన అడవి పూల దారిలో పుస్తకం ఈ పురస్కారానికి ఎంపికై నట్లు తెలిపారు. ఈనెల 28వ తేదీన విశాఖపట్నంలో జరిగే సభలో ఈయనకు పురస్కారం ప్రధానం చేయనున్నారు. జగదీశ్వరరావు పురస్కారానికి ఎంపిక అవడం పట్ల పట్టణానికి చెందిన పలువురు కవులు, రచయితలు అభిమానులు అభినందనలు తెలిపారు.

జులై 4న దేశ వ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు సహకరించండి

మక్కువ మండల సమితి



విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో స్థానిక మక్కువ పత్రికా సమావేశంలో మాట్లా డుతున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ ఎం.హరికృష్ణ మాట్లా డుతూ నీట్, యూజీసీనెట్ పరీక్ష పేపర్ లీక్ ను నిరసిస్తూ 2024 జులై 4వ తేదీన దేశవ్యాప్తంగా కెజి నుండి పీజీ వరకు విద్యాసంస్థల బందుకు ఐక్య విద్యార్థి సంఘాలు పిలుపునిచ్చాయి.ఈ కార్యక్రమాన్ని మక్కువ మండల కేంద్రంలో విజయవంతం చేయడానికి మీ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరుతూ వన్ నేషన్- వన్ ఎక్సమ్ ముసుగులో మొత్తం పరీక్ష వ్యవస్థ కుప్ప కూలింది. విద్యార్థుల విద్యా భవిష్యత్తులో, ప్రమాదంలోఉన్నది. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టిఏ) జాతీయ స్థాయి పరీక్షలను నిర్వహించడంలో విఫలమైంది. తీవ్రమైన అవకతకు, వ్యత్యాశాలతో జరిగిన నెట్ పీజీ పరీక్షకు బాధ్యత వహించి వాయిదా వేసింది. జూన్ 4న ప్రకటించిన నీట్ పరీక్షా ఫలితాలు పారదర్శకంగా లేవని పేపర్ లీక్ పై ఫిర్యాదులు వెల్లువెత్తారు. దీంతో లక్షల మంది విద్యార్థులు నష్టపోయారు. ఇటువంటి కేంద్రీకృత పరీక్షలు విద్యను ప్రైవేటీకరించడాన్ని, కోచింగ్ సెంటర్ల సంస్కృతిని పెంపొందించి, ప్రోత్సహిస్తున్నది ఇది అత్యంత ప్రమాదకరం. ఉన్నత విద్య మాత్రమే కాకుండా పాఠశాల విద్యా పరిస్థితి కూడా దారుణంగా ఉంది. బిజెపి పాలనలో విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో కోత, ప్రభుత్వ పాఠశాలల సంఖ్య తగ్గడం జరిగింది. దేశంలో విద్య, ప్రజాస్వామ్యంపై దాడికి వ్యతిరేకంగా ఐక్య విద్యార్థి సంఘాలు జూలై 4న దేశవ్యాప్త బంద్ కు పిలుపునిచ్చాయి అన్నారు. విద్యార్థిలోకం బంద్‌లో పాల్గొని, తరగతులను బహిష్కరించి, ర్యాలీలు, నిరసనలు తెలియ చేయాలని పిలుపునిస్తున్నాము. ఈ కార్యక్రమంలో, ఏఐఎస్ఎఫ్ నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

నేడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పార్వతీపురం : నేడుజిల్లాలో అల్లూరి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ నిశాంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఈమేరకు బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించ నున్నందున గురువారం ఉదయంకలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు నిర్వహించనున్నారు. అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్‌లు, కార్యాలయ సిబ్బంది అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లా అధికారులు, డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు అల్లూరి సీతారాములు రాజు జయంతి ఉత్సవాలను ఆయా వారి కార్యాలయాల్లో నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

రేఖా.నెం.847/2008-2023/ఎ1, తే:03-07-2024ది

పురపాలకసంఘ కార్యాలయం
పార్వతీపురం

బహిరంగ వేలం ప్రకటన

1995 ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టములోని సెక్షను 277(4) క్రిందను, మరియు సెక్షను 326(సి) ననుసరించి గవర్నమెంట్ వారిచే జారీ చేయబడు రూల్సును అనుసరించి ఇప్పటివరకు జరిగిన మార్పులను ఇక ముందు జరగబోవు మార్పులను మరియు తే. 30.07.1968ది గల గవర్నమెంట్ ఆర్డరు నెం. 686, యమ్.ఎ.లో వుదహరించిన రూలు 1 మేరకును మరియు తే.31.03.2023ది గల నెం.314 గల కౌన్సిల్ తీర్మానములో ఆమోదించబడిన నిర్ణయించబడిన వేలం షరతులు మేరకు ప్రకటించబడిన వేలం నోటిఫికేషన్ గెజిట్ నెం.151/2023/ఎ1, తే.19.08.2023దీ గలది.

పార్వతీపురం పురపాలక సంఘం స్వాధీనములో యున్న 22, 32, 35, 44 మరియు 46 షాపు రూములు ఈ దిగువ తెలుపబడిన విధముగా గుత్తకిచ్చుట గురించి కమీషనరు వారిచే గాని లేక వారి అనుమతి పొందిన మరియొక అధికారిచే తే. 11.07.2024దీ గురువారం మధ్యాహ్నం గం. 12.00లకు ఈ కార్యాలయపు ఆవరణ యందు బహిరంగ వేలం నిర్వహించబడును. అయా తేదీలలో బహిరంగ వేలం పాటలు పూర్తికాక మిగిలియున్న గుత్తలు కూడా తరువాత దినములలో వేలం పాటలు నిర్వహించబడును. సదరు బహిరంగ వేలం కౌన్సిల్ వారి ఆమోదమునకు లోబడి ఖరారు చేయబడును. సదరు షాపు రూము వివరములు ఈ దిగువ తెలియజేయడమైనది.

వ. నెం.	వేలం వేయబడు షాపుల వివరములు	వేలం సమయమున చెల్లించవలసిన ధరావత్తు	కార్యాలయమునకు దాఖలు చేయవలసిన సాల్వెన్సీ సర్టిఫికేట్	నిర్ణయించిన గుడ్‌విల్ మొత్తము	నిర్ణయించిన నెలసరి అద్దె మొత్తము	రిజర్వేషన్ వివరములు
1	22	16992	3,00,000	1,50,000	5664	యస్.సి. (మహిళ)
2	32	12651	3,00,000	1,00,000	4217	ఒ.సి.
3	35	12651	3,00,000	1,00,000	4217	బి.సి.(బి)
4	44	12651	3,00,000	1,00,000	4217	బి.సి.(సి) జనరల్
5	46	12651	3,00,000	1,00,000	4217	ఒ.సి.

కమీషనర్,
పార్వతీపురం పురపాలక సంఘం

ఘనంగా డాక్టర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-బెలగాం : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పార్వతీపురం శాఖ, పార్వతీపురం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సంయుక్తంగా డాక్టర్స్ డే వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతీపురం లయన్స్ కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో ఫిజియో థెరపిస్టుగా వైద్య సేవలను అందిస్తోన్న డాక్టర్ ఎద్దు లక్ష్మి నారాయణకు తను అందిస్తున్న వైద్య సేవలకు గుర్తింపుగా కండువా కప్పి మెమెంటో అందచేసి ఘనంగా సన్మానించారు. డా. లక్ష్మి నారాయణ సేవలను కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పార్వతీపురం శాఖ అధ్యక్షులు డా. యాళ్ల వివేక్, పార్వతీపురం లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి.ఎన్.బి రావు, లయన్స్ క్లబ్ మాజీ మహిళా అధ్యక్షురాలు వి.పి.సిహెచ్ పద్మ సాయి తదితరులు పాల్గొన్నారు.

పీసా చట్టాన్ని అతిక్రమించింది చంద్రబాబే...

- జీఓ నంబర్-3పై అపోహలు సృష్టించి గిరిజనులను మభ్య పెట్టడం సరికాదు
- మాజీ ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర

విశాలాంధ్ర-సాలూరు : గిరిజన హక్కులు,రిజర్వేషన్‌లతో పాటు గిరిజన చట్టాల పరిరక్షణకు పాలక ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని మాజీ డిప్యూటీ సిఎం పీడిక రాజన్నదొర అన్నారు.గిరిజన హక్కులు, రిజర్వేషన్‌లను కాపాడటంతో వైకాపా ప్రభుత్వం విఫలం చెందిందని గిరిజన సంక్షేమ శాఖామంత్రి గుమ్మిడి సంధ్యారాణి అనడం విడ్డూరంగా ఉందన్నారు.ప్రజలకు వాస్తవాలు చెప్పాలే తప్ప అపోహలు కల్పించకూడదన్నారు. జీఓ నంబర్ 3 అమలు, నాన్ షెడ్యూల్డ్ గ్రామాలను షెడ్యూల్డ్ గ్రామాలగా గుర్తించడం,పీసాచట్టం పరిరక్షణ వంటి గిరిజన హక్కులను తెదేపా ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు.జీవో నంబర్ 3ని 2000వ సంవత్సరంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఏర్పాటు చేశారన్నారు. దీనిప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతాలలో ఉద్యోగాలు 100% గిరిజనులతో భర్తీచేయాలి. దీనిని సవాల్ చేస్తూ 2002లో అంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే చేబ్రోలు లీలాప్రసాదరావు అనే వ్యక్తి కోర్టును ఆశ్రయించాడు.అప్పటినుండి కోర్టులలో కేసు నడుస్తూ వచ్చింది. 2014-19 వరకు తెదేపా ప్రభుత్వమే అధికారంలో ఉంది. ఈ సమయంలో చంద్రబాబు స్వయంగా తాను ఇచ్చిన జీఓ ను రక్షించుకోవడానికి శక్తి వంతమైన లాయర్లను ఏర్పాటు చేయడం లో విఫలం చెందారన్నారు.ఆ తరువాత 2019 జూన్ నెల నుండి వైకాపా ప్రభుత్వం పరిపాలన రాష్ట్రం లో సాగింది.ఈ సమయంలో జీఓ నంబర్ 3 ని రద్దు చేస్తూ సుప్రీంకోర్టు 2020 ఏప్రిల్ 22 న తీర్పు వెలువరించింది.దేశంలో కరోనా విపత్కర పరిస్థితి ఉన్న వేళ ఈ తీర్పు వెలువడటం తో రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేని పరిస్థితి దాపురించింది. అయినప్పటికీ గిరిజన సలహామండలి తీర్మానం చేసి రివ్యూ పిటీషన్ సుప్రీంకోర్టు లో వేశామన్నారు. చట్టం చేసే అధికారం ప్రభుత్వానికి ఉన్నది కావున రాజ్యాంగలో 5వ షెడ్యూల్ లోని క్లాజ్ 2 ప్రకారం గవర్నర్ ద్వారా ఆర్డినెన్స్ ఇవ్వడానికి అవకాశం ఉందని,దీనిని పరిశీలించమని సలహామండలి ద్వారా కోరామన్నారు.ఈ విషయం పై అడ్వకేట్ జనరల్ కి లేఖ రాయడం జరిగిందన్నారు. సుప్రీంకోర్టులో కేసు పెండింగ్ లో ఉన్నందున ప్రభుత్వం చట్టం చేస్తే కోర్టు ధిక్కారణ కిందకు వస్తుందని సూచించారన్నారు. ఈ విషయాలపై అపోహలు వీడి గిరిజన సంఘాలు, గిరిజన మేధావులు, విద్యార్థులు వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. నాన్ షెడ్యూల్డ్ గ్రామాలను షెడ్యూల్డ్ గ్రామాలగా గుర్తించాలన్నారు. పీసా చట్టాన్ని అతిక్రమించింది చంద్రబాబు ప్రభుత్వమే అన్నారు.2014 నుండి 2019 వరకు అధికారంలో ఉన్నప్పుడు చింతపల్లి ప్రాంతంలో చప్పర్ల వద్ద 3000 ఎకరాలలో బాక్సైట్ త్రవ్వకాలకు పీసా చట్టాన్ని అతిక్రమించి తెదేపా ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందన్నారు. జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక అడవులు, భూమి, సహజవనతులపై ఆదివాసీలకు హక్కులు ఉండాలని తెదేపా ప్రభుత్వం ఇచ్చి జివో నంబర్ 97ని రద్దు చేశారన్నారు. ఆర్ఓఎఫ్ఆర్, డిపట్టా భూములు జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నకాలంలో 3లక్షల ఎకరాలు పంపిణీ చేపట్టామన్నారు. గిరిజన సంక్షేమ శాఖ అధికారులు అందించిన సమాచారం ప్రకారం చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో కేవలం 17000 మంది గిరిజనులకు 42 వేల ఎకరాలు మాత్రమే పంచిపెట్టారని అన్నారు.మంత్రిగా మీ కార్యాలయం లో ఉన్న సిబ్బందిని అడిగి వాస్తవాలు తెలుసుకోవాలన్నారు. ఎంపి తనూజరాణికి కాదు తృణమూల్ ఎంపికి సమాధానం ఇవ్వండిలి లోక్‌సభ లో గిరిజన చట్టాలు,సమస్యలు, అరుకుకాఫీ, ప్రత్యేక హెూదావంటి అంశాలపై మాట్లాడిన అరుకు ఎంపి తనూజారాణిని గిరిజన సంక్షేమ శాఖామంత్రి సంధ్యారాణి విమర్శించడం సరికాదని మాజీ డిప్యూటీ సిఎం రాజన్నదొర అన్నారు.తెదేపా పార్టీని, చంద్రబాబుని విమర్శించకుండా కేవలం గిరిజన సమస్యలపై మాట్లాడితే విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. రాజకీయాలలో సీనియర్ అయిన సంధ్యారాణి నూతనంగా ఎంపిక అయిన యువ పార్లమెంటు సభ్యురాలిని పోత్సహించాలే తప్ప నిరుత్సాహ పరచకూడదన్నారు.మిగతాఎంపి లు మాట్లాడకపోయినా ప్రత్యేక హెూదా కోసం కూడా మాట్లాడిన తనూజారాణి ని టార్గెట్ చేస్తూ మాట్లాడటం సమంజసం కాదన్నారు.తృణమూల్ ఎంపి కళ్యాణ్ బెనర్జీ లోకసభలో మాట్లాడుతూ చంద్రబాబు ఒకరోజులో 521 కోట్లు సంపాదించారని ఇది ఎలా సాధ్యం అని ప్రశ్నించినదానికి సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్రపటానికి క్షీరాభిషేకం

తెదేపా చింతపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆనంద్

విశాలాంధ్ర-చింతపల్లి : సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి ఏర్పాటు చేసి వైకాపాకు ప్రతిపక్ష హెూదా లేకుండా చేసిన తెదేపా జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి తెదేపా, జనసేన నాయకులు చిన్నగెడ్డ గ్రామస్తులతో కలిసి కృతజ్ఞతా పూర్వకంగా క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా, జనసేన, బిజెపి లు ఎన్డీఏ కూటమిగా ఏర్పడి నియంతృత్వ వైకాపా ప్రభుత్వాన్ని సార్వత్రిక ఎన్నికలలో మట్టి కనిపించారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే సార్వత్రిక ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం జూలై 1న ఎన్టీఆర్ భరోసా పేరుతో పెన్షన్ లబ్ధిదారులకు పెంచిన 4000 రూపాయలు సహా, ఏప్రిల్ మే జూన్ మాసాలకు సంబంధించి మరో మూడు వేల రూపాయలు కలిపి 7 వేల రూపాయల చొప్పున పెన్షన్ పంపిణీ చేసిన ఏకైక ప్రభుత్వం ఎన్ డి ఏ కూటమిలోని తెదేపా ప్రభుత్వం అని ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా, జనసేన పార్టీల నాయకులు ముర్ల భాస్కర్ రావు, కొర్ర సుబ్బారావు, గోవింద్, అనిల్, కన్నబాబు, అప్పారావు, మంగ్లా, జనసేన నాయకులు కిముదు కృష్ణమూర్తి, మండల ఉపాధ్యక్షుడు చిన్న, సత్తిబాబు, చిన్నగడ్డ గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలం శంబర గ్రామంలో వేంచేసి ఉన్న ప్రముఖ ఇలవేల్పు శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయ హుండీలను ఈరోజు అనగా తే 03.07.2024 బుధవారం హుండీలు తెరిచి లెక్కించడమైనది. చెదురు గుడి ఆలయం నందు రూ. 2,28,109/-, వనం గుడి నందు రూ ,, 1,93,233/- మొత్తం రూ ,, 4,21,342/- ఆదాయం వచ్చినది. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం నకు బొబ్బిలి తనిఖీదారు, ఎన్. రాజకుమారి మరియు ఆలయ కార్య నిర్వహణ అధికారి వి.వి సూర్యనారాయణ, తీల్ల పోలినాయుడు ఎంపీటీసీ శంబర, పూడి దాలినాయుడు మాజీ చైర్మన్, వై . సింహాచలమమ్మా సర్పంచ్, శంబర, అల్లు. వెంకట రమణ వైస్ సర్పంచ్, శంబర, పోలీస్ సిబ్బంది, శంబర వీఆర్ఓ అన్నయ్యలు, గ్రామ పెద్దలు, రివున్నాయులు అఖ్యాన తిరుపతి రావు, ఆఖ్యాన . నరసింగ రావు సేవకులు ఆలయ ఆశాదీలు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సమస్యలపై జిల్లా అధికారులకు ఇంత నిర్లక్ష్యం తగునా..?

అధికారులను ప్రశ్నిస్తున్న ఎల్.సుందర్‌రావు

విశాలాంధ్ర-పాడేరు : అల్లూరి జిల్లాలో అధికారులు నిత్యం సందర్శిస్తుండే అతిపెద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రమైన మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది కొరతతో విలవిలలాడుతుందని, ఎల్.సుందర్రావు సి.ఐ.టి.యు నాయకులు అన్నారు. బుధవారం మినుములురు ప్రాథమికఆరోగ్య కేంద్రం వద్ద ఆశ మార్కర్లతో నిరసనకార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మినుములురు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సుమారు 55 వేల జనాభా కలిగి, 12 సచివాలయాలు ఏర్పటై ఉన్నాయని, ప్రతి సచివాలయానికి ఒక ఎంపీహెచ్ఏ (ఏం) ఇద్దరూ ఎంపీహెచ్ఏ (ఎఫ్) చొప్పున మొత్తంగా 36 మంది పనిచేయాల్సి ఉండగా కేవలం 16 మంది క్షేత్రస్థాయి సిబ్బంది ఉన్నారన్నారు. సి హెచ్ ఓ గాని, ఎంపీహెచ్వో గాని ఇక్కడ లేరని, మినుములూరు, వంతడ పల్లి, గొండెలి , ఆరోగ్య ఉప కేంద్రానికి ఒక్క హెల్త్ అసిస్టెంట్ కూడా లేరన్నారు. 35 గ్రామాలు కలిగిన హెడ్ క్వార్టర్ మినుములూరు లో ఏ,ఎన్,ఎం , హెల్త్ అసిస్టెంట్ గాని లేకపోవడం విచిత్రంగా ఉందన్నారు.సిబ్బంది కొరత ఉండడంతో ఉన్న సిబ్బందిపై అధికారుల ఒత్తిడి,అదనపు క్షేత్రస్థాయి పర్యటనలు,అన్ లైన్ వర్కులు భారం పడుతూ మానసికమైన క్షోభకు గురి అవుతున్నామన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు కాకుండా ప్రజారోగ్యాన్ని దృష్టిలోపెట్టుకొని సిబ్బందిని సర్దుబాటు చేసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో వివిధ వ్యాధులతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతుంటే క్షేత్రస్థాయిలో సేవలు అందించల్సిన సిబ్బంది పూర్తిగా లేకపోతుంటే జిల్లా అధికారులు ఏం చోద్యం చూస్తున్నారో అర్థం కావడం లేదని, అధికారులు ప్రశ్నించుకోవాలని వారు డిమాండ్ చేశారు. మలేరియా కేసులు కూడా అధికంగా నమోదు అవుతున్న జిల్లా అధికారులు ఈ ఆరోగ్య కేంద్రం సిబ్బంది కొరతపై దృష్టి పెట్టకపోవడం అధికారుల తీరు సరికాదని ఆయన అన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు లొంగి ఇక్కడ సిబ్బందిని వేరేచోట తాత్కాలిక బదిలీలు చేయడం, అధికారులు ఒక నిర్లక్ష్యానికి నిదర్శనమని, ప్రజల ఆరోగ్యం పట్ల అధికారులకు చిత్తశుద్ధి ఇదేనా అని ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విషయమై పలుమర్లు అధికారులు దృష్టికి తీసుకువెళ్లిన అధికారులు స్పందించకపోవడం ప్రజలకు క్షేత్రస్థాయిలో ఆరోగ్య సేవలు అందించడంలో విఫలమవ్వడమే అని ఎద్దేవా చేసారు. వెంటనే ఇక్కడ పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలని, గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ప్రజానీకానికి సంపూర్ణమైన వైద్య సేవలు అందించాలని సుందర రావు డిమాండ్ చేసారు. ఇదే నిర్లక్ష్యం వహిస్తే సీఐటీయూ అధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల ప్రజలతో నిరసన కార్యక్రమం చేయవలసి ఉంటుందని వారు హెచ్చరించారు.

గిరిజన ప్రాంత వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ సిబ్బంది కొరత ఉండటం వాస్తవమేనని, ఇక్కడ హెల్త్ అసిస్టెంట్లను, సిబ్బందిని నియమించాలని పలుమార్లు యూనియన్ తరపున కోరడం జరిగిందని, కానీ అధికారులు చూద్దాం చేద్దాం అంటూనే కాలయాపన చేస్తున్నారని,పని అవసరమైన చోట్ల తాత్కాలిక బదిలీలు చేపట్టడం లేదని,వేరే చోట నుంచి హెల్త్ అసిస్టెంట్లను తీసుకురావడం లేదు కానీ ఇక్కడున్న హెల్త్ అసిస్టెంట్లను వేరేచోట బదిలీలు చేయడానికి మాత్రం చొరవ చూపిస్తున్నారని, దీని మూలంగా తక్కువ మంది సిబ్బంది మిగతా సచివాలయంలో విధులు నిర్వహిస్తూ తీవ్రమైన ఒత్తిళ్లకు గురి అవుతున్నాము అని యూనియన్ నాయకులు శెట్టి నాగరాజు విచారం వ్యక్తపరిచారు.

ప్రమాదం పొంచిఉన్న ట్రాన్స్‌పార్మర్

విశాలాంధ్ర-దుంబ్రిగూడ : మండలంలోని అరుకు పంచాయతీ కేంద్రంలో విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్తో ప్రమాదం పొంచి ఉంది. జీసీసీ గోదాముకు అనుకుని ఏర్పాటు చేసిన విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ చేతికందె ఎత్తులో ఉంది. నిత్యం రాకపోకలు సాగించే ఈ మార్గంలో అటువైపుగా వెళ్లే గిరిజనులకు ప్రమాదం పొంచి ఉంది. ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయలేదు. 'మూగజీవాలకు, గిరిజనులకు ట్రాన్స్ ఫార్మర్ తో ఏ క్షణంలో ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ కంచెను ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు.

సిఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం

విశాలాంధ్ర-సీతానగరం : ఎన్టీఆర్ భరోసా వికలాంగ పింఛన్లు రెట్టింపుచేయడంతో మండలంలోని పెదభోగిల గ్రామపంచాయతీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. బుధవారం నాడు జరిగిన కార్యక్రమంలో వికలాంగ పింఛన్ దారులు ముందుగా కేకునికోసి అందరికీ పంచిపెట్టి వ్యక్తంచేసి ఇచ్చిన మాటను నిలబెట్టు కోవడంపట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సాల హరిగోపాల్, బుడితి శ్రీనివాసరావు, తేరేజమ్మగరికయ్య, అరవింద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో హిమోగ్లోబిన్ పరీక్షలు

విశాలాంధ్ర- దుంబిగూడ : గిరిజన విద్యార్థులకు హిమో గ్లోబిన్ పరీక్షలను వైద్య సిబ్బంది నిర్వ హిస్తున్నారు. మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలతోపాటు కేజీబీవీలో హిమోగ్లోబిన్ పరీక్షలను వైద్య బృందం సభ్యులుగా విడిపోయి పరీక్షలను నిర్వ హిస్తున్నారు. గిరిజన విద్యార్థుల్లో రక్తహీనత నివారణలో భాగంగా హిమోగ్లోబిన్ పరీక్షలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టామని వైద్యాధికారి రాంబాబు తెలిపారు. రక్త పరీక్షల్లో రక్తహీనతగా ఫలితం వస్తే అటువంటి విద్యార్థులపై ప్రత్యేక చొరవ చూపించి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలను నిర్వహించి ప్రభుత్వం అందించే ఉచిత మందులతోపాటు రక్తహీనత నివారణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పాఠశాలల యాజమాన్యం రక్తహీనత ఉన్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి వారు పూర్తిగా ఆరోగ్యవంతులుగా ఉండేలా చూసుకుంటూ మందులు వాడేలా చూడాలని ఆయన కోరారు. ఎం.పీ.ఈ. హెచ్.ఓ శారీ, హెల్త్ సూపర్వైజర్ రామారావు, ఆరోగ్య సహాయకులు స్వామి, ఆశా కార్యకర్త మేరి తదితరులు పాల్గొన్నారు.

చెల్లమునాయుడువలసలో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

విశాలాంధ్ర-సీతానగరం : బూర్జ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి తెర్లి హేమక్షి ఆధ్వర్యంలో చెల్లంనాయుడు వలస గ్రామంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిభిరం బుధవారం నిర్వహించారు. వాత నొప్పులు, చర్మ రోగం, ఆయాసం, మూలవ్యాధి, గ్యాస్ట్రిక్ మొదలగు వాటికి మందులు ఇవ్వటం జరిగింది. గ్రామ సర్పంచ్ వాకాడ పారమ్మ, పారినాయుడు, ఆయుర్వేద సిబ్బంది పద్మ, హైమ తదితరులు పాల్గొన్నారు.

మలేరియా నివారణకు పటిష్ట చర్యలు

రెండవ విడత స్ప్రేయింగ్‌ను ప్రారంభించిన ఎంపీపీ శెట్టి నీలవేణ

విశాలాంధ్ర-అనంతగిరి : మండలంలో మలేరియా కేసులు ఆందోళన పరుస్తున్న నేపథ్యంలో మలేరియాను నివారించేందుకుగాను పటిష్ఠ చర్యలు తీసుకోవాల్సిందిగా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు ఎంపీపీ శెట్టి నీలవేణి సూచించారు. ఈ మేరకు అనంతగిరి మండలంలో ఇప్పటికే మొదటి విడత స్ప్రేయింగ్ పూర్తి చేసామని రెండో విడత స్ప్రేయింగ్ పనులను ముమ్మరంగా చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మలేరియా సబ్‌యూనిట్ అధికారి బాబురావు తెలిపారు. ఈమేరకు ఎగువ పంచాయతీ కొత్తవలస గ్రామంలో రెండో విడత స్ప్రేయింగ్ను ఎంపీపీ శెట్టి నీలవేణి బుధవారం లాంచనంగా ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ దోమల నివారణకు గాను ఇంటి లోపల స్ప్రేయింగ్ చేయించుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. మండలంలో 24 గ్రామాల్లో ఇండోర్ రెసిడ్యూయల్ స్ప్రే (ఏసీఎం 5%)ను స్ప్రే చేస్తున్నట్లు బాబురావు తెలిపారు. అనంతగిరి, భీమవరం పినకోట, లొంగపర్తి పిహెచ్‌సిల పరిధిలో ప్రాణాలిక బద్ధంగా అన్ని గ్రామాల్లోనూ స్ప్రేయింగ్ పనులను ముమ్మరం చేపడుతున్నామని అదే విధంగా పంచాయతీలు సహకారంతో గ్రామాల్లో ఫాగింగ్ యంత్రాల ద్వారా దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీపీ శెట్టి నీలవేణి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నగేష్, సింహాచలం ఎంపీహెచ్ డబ్ల్యు రామచంద్రరావు మలేరియా టెక్నికల్ సూపర్ వైజర్ ఆశ కార్యకర్త లక్ష్మి .పాంగి తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : గుంజరాడ గ్రామంకు చెందిన బిడ్డ రవి రోజు తప్ప తాగి ఇంటికి వస్తుంటాడు. ఇదేం పద్ధతి అని భార్య భర్తని నిలదీయగా ఇద్దరి మధ్య మాట మాట పెరిగింది. రవి ఆవేశంతో ఇంటి వద్ద ఉన్న గడ్డి మందును తాగాడు. రవి పరిస్థితి విషమించడం వలన అతడిని భార్య, తల్లిదండ్రులు గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకురావడం జరిగింది. వైద్యులు వెంటనే ట్రీట్మెంట్ చేసి పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి పంపించడం జరిగింది.

జిల్లా పరిషత్ హైస్కూల్‌ను డీఈఓ సందర్శన

విశాలాంధ్ర-చింతూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా విద్యాశాఖ అధికారి పి. బ్రహ్మాజీ రావు బుధవారం చింతూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి తగిన సలహాలు ఇచ్చారు. పాఠశాల ఆవరణం, క్రీడా మైదానం, వివిధ రకాల ఆట స్థలాలు పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. బాలకృష్ణ, సుబ్బయ్య, స్వాతి, నాగరాజు, భద్రయ్య, సుజాత, ఎ. రమేష్, శ్రీనివాస్, పెంటమ్మ, రత్తయ్య, రాజు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆర్థిక చేయూత

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండలంలోని సున్న వారిగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశాల లో 2010-2011 సంవత్సరం తమ తో పదో తరగతి చదువుకున్న ఆసు రామక్రిష్ణ మిత్రుడి తండ్రి ఆసుతమ్మయ్యకి స్నేహితులు అంత కలిసి వారి కుటుంబానికి మనో ధైర్యం తెలియజేసి బుధవారం సున్న వారిగూడెం గ్రామం స్నేహితుడు ఇంటికి వెళ్లి ఆసు తమ్మయ్యను పరామర్శించిన స్నేహితులు. అనంతరం పదో తరగతి పూర్వ విద్యార్థులు అందించిన సదరు నగదును అందజేశారు. తోటి స్నేహితుడి కుటుంబం ఆపదలో తమ వంతు సాయం చేసినందుకు వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

కలెక్టర్ బదిలీపై వెళ్లిన ప్లెక్సీలో పోటో మాత్రం దర్శనం

నిద్ర మైకంలో అధికార యంత్రాంగం

విశాలాంధ్ర-పాడేరు : అల్లూరి జిల్లా కలెక్టర్ బదిలీ పై వచ్చి 7 రోజులు కావస్తున్నా ప్రభుత్వ అధికార ప్రకటనలో బోర్డుల్లో పోటో మార్పులో అధికార్లు నిద్ర మైకంలోనే ఉన్నారు. ఇప్పటి వరకుమహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అధికారులు అధికారికంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ లో గత కలెక్టర్ బదిలీ పై ప్రయణమైన కూడా పోటో మాత్రం అధికార్లు నిద్ర మైకంలో ఉండి మార్చని పరిస్థితి. మరో విశేషమేమిటంటే కలెక్టర్ కార్యాలయానికి వెళ్ళే దారిలో మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కార్యాలయం ఎదుట పెద్ద ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. అందులు రోడ్డుకి ఆనుకొని ఉన్న కూడా గమని%శీ% చకపోవడం ఆచార్యానికి గురి చేస్తుంది. గతంలో కలెక్టరు బదిలీ పై వెళ్ళంగానే ఆస్థానంలో వచ్చిన కలెక్టర్ అది గమనించి అధికార్లకు ఎక్కడెక్కడ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారో చూసి వెంటనే పోటో మార్చాలని హుకుం జారీ చేయడమే తరువై పట్టణంలో 2 గంటల వ్యవధిలో పోటో మార్చేసిన సందర్భం... కానీ 7 రోజులు కావస్తున్నా మార్చక పోవడం అధికార్లు నిద్ర మైకంలో వున్నారణదానికి చక్కటి ఉదాహరణ గా చెప్పక తప్పదు... కాగా అధికార్లు నిద్ర మైకం విడేదేప్పుడు... పోటోలు మార్చేదెప్పుడో వేచి చూడాల్సిందే.

6న పెంపుడు కుక్కలకు ఉచిత వ్యాక్సిన్

విశాలాంధ్ర-హుకుంపేట : ప్రపంచ జునోసిస్ దినోత్సవం సందర్భంగా ఈ నెల 6న పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాక్సి న్ వేయనున్నట్లు స్థానిక పశువైద్యా ధికారి డా.కె చరణ్ బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని హుకుంపేట,బాకురు పశువైద్యాశాలలతో పాటు అన్ని రైతుభరొసా కేంద్రాల్లో ఈ వ్యాక్సిన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలి పారు. పెంపుడు కుక్కలు కలిగిన వారందరు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

రు.12 కోట్ల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులు పరిశీలన

గిన్నెలకోట, జామి గూడ వంతెనలు పూర్తి చేయడానికి ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు

మారుమూల ప్రాంతంలో సుడిగాలి పర్యటన

విశాలాంధ్ర-పెదబయలు : జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్‌కుమార్ పెదబయలు మండలంలోని మారుమూల గిరిజన గ్రామాల్లో మంగళవారం సుడిగాలి పర్యటన చేశారు. రూ. 12 కోట్లతో నిర్మిస్తున్న రహదారి పనులను తనిఖీ చేశారు. బుసుపుట్టు జంక్షన్ నుండి పిట్టల బొర్ర జలపాతం వరకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులు కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రహదారి పనులను పరిశీలించారు. పిట్టల బోర్ర జంక్షన్ నుండి గిన్నెలకోట వరకు కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న రహదారి పనులను తనిఖీ చేశారు. రు. 1 కోటి 40 లక్షల వ్యయంతో చేపట్టిన గిన్నెలకోట వంతెన పనులు నిధులు లేకపోవడంతో ఆగిపోయిన పనులకు వేరే గ్రాంట్ నుండి నిధులు మంజూరు చేస్తామని అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని గిరిజన సంక్షేమశాఖ ఈఈ ఆదేశించారు. అదేవిధంగా జామికోట వంతెన నిర్మాణానికి నిధులు లేకపోవడం వలన పనులు ప్రారంభించలేదని, ఆ వంతెన నిర్మాణానికి వేరే గ్రాండ్ నుండి నిధ్ర మంజూరు చేస్తామని ప్రతిపాదనలు సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రెండు మూడు నెలలు పనులు ప్రారంభించి తరగతిగతున్న పూర్తి చేస్తామని గ్రామస్తులకు చెప్పారు. రహదారి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్మాణాలలో పటిష్టమైన నాణ్యతల పాటించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గిన్నెలకోట గ్రామంలో చాలా మందికి ఆధార్ కార్డు లేవని గ్రామస్తులు చెప్పడంతో మొబైల్ లో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. వికలాంగులకు సదరం సర్టిఫికెట్ జారీ చేయడానికి అవసరమైన చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. అంతకుముందు రోడకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఆసుపత్రి రికార్డులు సక్రమంగా నిర్వహించలేదని వైద్యాధికారి, ఫార్మసిస్ట్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న బర్త్ వెయిటింగ్ హాల్ ను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. దిగువ కుమ్మడ గ్రామంలో పాఠశాల భవనం శిథిలమైందని కొత్త భవనాన్ని మంజూరు చేయాలని గ్రామస్తులు కోరగా జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. పక్కనే పాకలో నిర్వహిస్తున్న పాఠశాలను పరిశీలించారు. అక్కడ విద్యార్థులకు ఆధార్ కార్డు లేదని గ్రామస్తులు చెప్పడంతో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి అందరికీ ఆధార్ కార్డు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. తిరుగు ప్రయాణంలో బూసి సిపుట్టు గ్రామస్తులు ఆశ్రమ పాఠశాలకు తాగునీటి సదుపాయం కల్పించాలని కోరగా తగిన ఏర్పాట్లు చేయాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ కె. వేణుగోపాల్, పంచాయతీరాజ్ డిఇ రవికుమార్, పెద్దబయలు ఎంపీడీవో విగ్గిమ్స్ , ముంచంగిపుట్టు ఎంపీడీవో కిరణ్ కుమార్, గిరిజన సంక్షేమ శాఖ ఏఈలు రాము ధ్రువ కుమార్, జబ్బర్ పంచాయతీరాజ్ ఏఈ సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

అడ్వాన్స్ పార్కును విష్ణుచరణ్ సందర్శన

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం: సవరకోటపాడు అడ్వాన్స్ పార్కును బుధవారం పార్వతిపురం ప్రాజెక్ట్ ఆఫీసర్ విష్ణు చరణ్ ఐఏఎస్ సందర్శించారు. క్యాంటీన్, వాటర్ ఫాల్స్ రూట్, పార్కు ఇతర పనులు ఎలా జరుగుతున్నాయి అని డివో జేఈలను అడిగి తెలుసుకున్నారు. పనులు మరింత వేగవంతం చేయాలని సూచించారు.

పచ్చిరొట్ట ఎరువుతో భూసారం పెంపు

మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు



విశాలాంధ్ర-చింతపల్లి : పచ్చిరొట్ట పైరుతో భూసారం పెంపు సాధ్యమవుతుందని మండల వ్యవసాయ అధికారి బి శ్రీనివాసరావు అన్నారు. పచ్చిరొట్ట ఎరువు ఆవశ్యతపై చిన్నగెడ్డ , చౌడుపల్లి గిరి రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరి రైతులతో పచ్చిరొట్ట ఎరువు వలన వ్యవసాయ భూములకు కలిగే లాభాలపై ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువునిచ్చే జనుము, పిల్లిపెసర పంటలను పరిశీలించి వాటిని భూమిలో కలియ దున్నే విధానం పై రైతులకు అవగాహన కల్పించారు. పచ్చిరొట్ట సాగువలన భూసారం పెరుగును, కలుపు నివారణ కూడా కొంత వరకు అరికట్టవచ్చును. ఈ మొక్కలు భూమిలో వేగంగా కుళ్లే స్వభావం కలిగి ఉండి భూసారం పెంచుటలో సహాయ పడుతుందని రైతులకు అవగాహన కలిపించారు. గిరిజన ప్రాంతంలో విరివిగా దొరికే నయాపైసా (గ్లిరిసిడియా) మొక్క ఆకులను, కొమ్మలను పొలంలో వేసి కలియ దున్ని భూసారం పెంచుకోవచ్చుని వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు గిరి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖ చిన్నగెడ్డ వి హెచ్ ఏ చంద్రకళ, చౌడుపల్లి విహెచ్ఏ రాజు, ఆ రెండు గ్రామాల గిరి రైతులు పాల్గొన్నారు.